సమస్యలతో సతమతం

- రెండో వార్డులో నెలకొన్న సమస్యలు
- పట్టించుకోని అధికారులు



బృందావన్‌కాలనీకి వెళ్లే మార్గంలో నాలాలో పేరుకుపోయిన మురుగు



లక్ష్మీనగర్‌-బృందావన్‌కాలనీల మధ్య ప్రవహిస్తున్న మురుగు

మహబూబ్‌నగర్‌ మున్సిపాలిటీ: పట్టణంలోని రెండో వార్డులో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. మెయిన్‌ రోడ్డు నుంచి బృందావన్‌కాలనీలోకి వెళ్లే దారిలో ఓపెన్‌ నాలాలో మురుగు పేరుకుపోయింది. సమీపంలోని హోటళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు అందులో కలుస్తున్నాయి. దీంతో దుర్గంధం వెదజల్లుతోందని కాలనీవాసులు వాపోతున్నారు. ఇదే కాలనీలో అరుంధతీ భవన్‌ నుంచి చిక్కుడువాగు కాల్వ వరకు వీధిలైట్లు లేవు. ఈ కాల్వ లక్ష్మీనగర్‌, బృందావన్‌కాలనీల మధ్య ప్రవహిస్తుంది. అటువైపు వెళ్లేందుకు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని చెబుతున్నారు. తరచూ దొంగతనాలు జరుగుతుండటంతో బృందావన్‌ కాలనీవాసులు పహారా కాస్తున్నారు. సబ్‌ రిజిస్ట్రార్‌ కార్యాలయం సమీపంలోని ఓపెన్‌ ప్లాటులో చుట్టు పక్కలవారు చెత్తను వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఎనుగొండలోని ఎస్సీకాలనీలో మర్రిచెట్టు నుంచి పోచమ్మకాలనీ వరకు, అంబేద్కర్‌ విగ్రహం నుంచి శ్మశానవాటిక ఎదురుగా ఉన్న ఇళ్ల వరకు ఉన్న డ్రెయినేజీపై పైకప్పు నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వార్డు నంబర్‌	జనాభా
2	5,739

పెద్ద కాల్వపై బ్రిడ్జి నిర్మించాలి..



లక్ష్మీనగర్‌, బృందావన్‌కాలనీల మధ్య పారుతున్న చిక్కుడు వాగు పెద్దకాల్వపై బ్రిడ్జి నిర్మించాలి. కాలనీలోని వీధులను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించాలి. పూర్తిస్థాయిలో సీసీరోడ్లు, డ్రెయినేజీ ఏర్పాటు చేయాలి. కొన్ని చోట్ల వీధి లైట్లు లేవు. తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. – జి.రవిప్రకాష్‌, బృందావన్‌కాలనీ

మంత్రి దృష్టికి తీసుకెళ్తాం..



వర్షాకాలంలో ఫతేపూర్‌ మైసమ్మ అటవీ ప్రాంతం నుంచి వరద వచ్చినప్పుడు చిక్కుడువాగు ఉధృతంగా పారుతుంటుంది. ప్రస్తుతం ఈ పెద్ద కాల్వపై లక్ష్మీనగర్‌, బృందావన్‌కాలనీల మధ్య రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నది వాస్తవమే. బ్రిడ్జి నిర్మించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ దృష్టికి తీసుకెళ్తాం. – కేసీ నర్సింహులు, మున్సిపల్‌ చైర్మన్‌

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి

మహమ్మదాబాద్‌: ఎమ్మెల్సీగా ఉపాధ్యాయులకు సంబంధించిన ఎన్నో సమస్యలు పరిష్కరించినట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని నంచర్ల, జూలపల్లి, మహమ్మదాబాద్‌ ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా ఎమ్మెల్సీగా ఉపాధ్యాయ సమస్యలను సీఎం కేసీఆర్‌ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు లేకుండా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో టీపీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌, రాష్ట్ర కోశాధికారి చంద్ర శేఖరరావు, మండల అధ్యక్షుడు విశాల్‌కుమార్‌, ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ, రాంచందర్‌, గండీడ్‌ మండల అధ్యక్షుడు మహిపాల్‌, కార్యదర్శి కుర్మయ్య పాల్గొన్నారు.

చిన్నాయపల్లిలో పశువైద్య శిబిరం



చికిత్స చేస్తున్న వైద్యులు

మహమ్మదాబాద్‌: పశువులు రోగాల బారిన పడకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పశు జిల్లా వైద్యాధికారి మధుసూదన్‌గౌడ్‌ తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్నాయపల్లిలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో ఎన్నో రోగాలు వస్తున్నాయని, చికిత్స చేయించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ మధులత, వైద్యాధికారి రాంప్రసాద్‌, ఎంపీటీసీ వెంకట్రాములు, వైద్యసిబ్బంది దివ్యభారతి, మహేందర్‌, బామ్లానాయక్‌, నిరంజన్‌, శివలింగం పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎంపీపీగా తిరుపతమ్మ బాధ్యతల స్వీకరణ



మిడ్జిల్‌: మండల పరిషత్‌ అధ్యక్షురాలు కాంతమ్మ తన పదవికి సోమవారం రాజీనామా చేయడంతో బోయిన్‌పల్లి ఎంపీటీసీ సభ్యురాలు, వైస్‌ ఎంపీపీ తిరుపతమ్మ శుక్రవారం ఇన్‌చార్జ్‌ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా అధికారుల సూచనల మేరకు ఎంపీడీఓ సాయిలక్ష్మి ఆమెకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండలాధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, భారతీయ కిసాన్‌ సంఘ్‌ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, గౌస్‌, రవీందర్‌గౌడ్‌, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్‌పై అవగాహన

మిడ్జిల్‌: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో అధ్యాపకులకు నూతనంగా అమలవుతున్న బయోమెట్రిక్‌ విధానంపై శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్‌ అవగాహన కల్పించారు. వచ్చే నెల నుంచి బయోమెట్రిక్‌ ద్వారానే వేతనాలు ఆన్‌లైన్‌లో నమోదు కావడం జరుగుతుందని తెలిపారు. సమయపాలన ప్రకారం అందరూ వేలిముద్రలను నమోదు చేసుకోవాలని సూచించారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా సురేందర్‌రెడ్డి



అడ్డాకుల: మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు సురేందర్‌రెడ్డిని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించినట్లు అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి నంబిరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి పార్టీలో బాధ్యుడిగా నియమించినందుకు పార్టీ జాతీయ నాయకురాలు డీకే అరుణ, పార్లమెంట్‌ ఇన్‌చార్జ్‌ డోకూర్‌ పవన్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మార్మోగిన శివనామస్మరణ



భూత్పూర్‌: మండలంలోని మద్దిగట్లలో శుక్రవారం శివనామస్మరణతో మార్మోగింది. గ్రామంలోని శివాలయంలో శివుడికి పడిపూజ నిర్వహించారు. ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి శివస్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో శివమాల ధరించిన భక్తులు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓస్‌ యూనిట్‌ అధ్యక్షుడిగా దేవేందర్‌



బాలానగర్‌: టీఎన్‌జీఓస్‌ బాలానగర్‌ యూనిట్‌ అధ్యక్ష ఎన్నికలు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. యూనిట్‌ అధ్యక్షుడిగా డిప్యూటీ తహసీల్దార్‌ దేవేందర్‌ కసిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ ప్రధాన కార్యదర్శిగా గోవర్ధన్‌, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, ఇతరులుగా జయశాలిని, శ్రీనివాసులు, ఆంజనేయులు, నరేష్‌, రాజేశ్వరిలను ఎన్నుకున్నారు. నియామక పత్రాలను జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, కార్యదర్శి చంద్రానాయక్‌ అందజేశారు.

కాంగ్రెస్‌ నాయకుల అరెస్ట్‌

మరికల్‌: విద్యారంగ సమస్యలపై శుక్రవారం ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తున్న కాంగ్రెస్‌ నాయకులను పోలీసులు అరెస్ట్‌ చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్‌ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ప్రశ్నిస్తే ప్రభుత్వం అరెస్టు చేయించడం సరికాదన్నారు. కార్యక్రమంలో హరీశ్‌, ఆంజనేయులు, చెన్నయ్య, రఘు, శేఖర్‌, ఖాజ పాల్గొన్నారు.



నిరుపేదల విద్యాభివృద్ధికి ప్రాధాన్యం



మెటీరియల్‌ను అందజేస్తున్న జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్‌

అడ్డాకుల: నిరుపేదల విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషి చేస్తున్నారని మూసాపేట జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్‌ అన్నారు. ఎమ్మెల్యే తండ్రి ఆల రఘుపతిరెడ్డి స్మారకార్థం పోలకంపల్లి, జానంపేట, మూసాపేట, నిజాలాపూర్‌, వేముల జెడ్పీ హైస్కూళ్లతో పాటు సంకలమద్ది కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మా, సర్పంచ్‌లు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, సత్యమ్మ, అరుణ, స్వరూప, చంద్రశేఖర్‌, కోఆప్షన్‌ మదీనా జమీర్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్‌ పంపిణీ

భూత్పూర్‌: మున్సిపాలిటీతో పాటు మండలంలోని పోతులమడుగు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆల్‌ ఇన్‌ వన్‌ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి ఆల రఘుపతిరెడ్డి జ్ఞాపకార్థం పదో తరగతి చదువుతున్న తెలుగు, ఇంగ్లిష్‌ మీడియం విద్యార్థులకు చైర్మన్‌ బస్వరాజ్‌ గౌడ్‌, పోతులమడుగులో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మనిమోని సత్యనారాయణ అందజేశారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్‌ చంద్రశేఖర్‌ గౌడ్‌, నాయకులు నారాయణ గౌడ్‌, మురళీధర్‌ గౌడ్‌ పాల్గొన్నారు.

తపస్‌ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్‌ రెడ్డి

చిన్నచింతకుంట: తపస్‌ ఉపాధ్యాయ సంఘం బలపర్చిన అభ్యర్థి ఏవీఎన్‌ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సంఘం సభ్యులు హనుమంతరావు, శ్రీనువాస్‌గౌడ్‌ కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఏవీఎన్‌ రెడ్డితో కలిసి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు మల్లికార్జున్‌, కరుణాకర్‌గౌడ్‌, సునీల్‌కుమార్‌, బాబునాయుడు పాల్గొన్నారు.

నేడు ధార్మిక సదస్సు

స్టేషన్‌ మహబూబ్‌నగర్‌: జిల్లా కేంద్రంలోని షాసాబ్‌గుట్ట దర్గా సమావేశ హాల్‌లో శనివారం రాత్రి 8గంటలకు ధార్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు బజ్మే గులేమానే అహ్లెబైత్‌ ప్రతినిధి మీర్‌ షోయబ్‌అలీ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధార్మిక సదస్సుకు షాసాబ్‌గుట్ట దర్గా పీఠాధిపతి సయ్యద్‌ అబ్దుల్‌ రజాక్‌షా ఖాద్రీ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. సదస్సులో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో ప్రతినిధులు సయ్యద్‌ మజహర్‌, ఇనాయతుల్లా, ఫేరోజ్‌, జహంగీర్‌పాష ఖాద్రీ, రషీద్‌, ఇలియాజ్‌ ముజాహిద్‌, ఫేరోజ్‌ ఖాద్రీ, రహమాన్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



ప్రదర్శనలను తిలకిస్తున్న చైర్మన్‌ బస్వరాజ్‌ గౌడ్‌

భూత్పూర్‌: విద్యార్థులకు విద్యతో పాటు వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా మేధాశక్తి పెంపొందుతుందని మున్సిపల్‌ చైర్మన్‌ బస్వరాజ్‌ గౌడ్‌ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని న్యూ ఎరా ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్‌ పాఠశాలల విద్యార్థులు ఎగ్జిబిషన్‌ తిలకించారు.కౌన్సిలర్‌ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌ విండో చైర్మన్‌ కదిరె అశోక్‌రెడ్డి, ముడా డైరెక్టర్‌ చంద్రశేఖర్‌ గౌడ్‌, సత్యనారాయణ, అశోక్‌ గౌడ్‌, అహ్మద్‌, రాములు తదితరులు ఉన్నారు.

సంతకాల సేకరణ



సంతకాల సేకరణ చేపడుతున్న జేఏసీ నాయకులు

కోయిల్‌కొండ: మండలంలోని గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని శుక్రవారం మండల సాధన సమితి సభ్యులు రామునాయక్‌, వెంకట్రామిరెడ్డిల బృందం గ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించే వరకు నిరసనలు ఆగవని, ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే మండలంగా ప్రకటించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ ఆంజనేయులు, జేఏసీ నాయకులు నాగర్జున్‌గౌడ్‌, వెంకటేష్‌, రాజు, రమేష్‌, జంగం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకే జీవితం అంకితం



జడ్చర్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కేక్‌ తినిపిస్తున్న ఆయన సతీమణి శ్వేత

ఎమ్మెల్యే డాక్టర్‌ సి.లక్ష్మారెడ్డి

జడ్చర్ల: ప్రజా సేవకే తన జీవితం అంకితమని ఎమ్మెల్యే సి.లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం జడ్చర్లలో జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కావేరమ్మపేట ప్రాథమిక పాఠశాలలో మన ఊరు–మన బడి కార్యక్రమం కింద రూ.69లక్షల వ్యయంతో చేపట్టిన ఆధునీకరణ పనులను ప్రారంభించారు. క్యాంపు కార్యాలయంలో కొత్తగా నియామకమైన 45మంది అంగన్‌వాడీ టీచర్లకు ఉత్తర్వులను అందజేశారు. సీఎస్‌ఆర్‌ ఫౌండేషన్‌ ద్వారా 10 మంది దివ్యాంగులకు త్రీ వీలర్స్‌ పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్‌ యార్డు వద్ద కేక్‌ కట్‌ చేశారు. భారీ క్రేన్‌ను ఉపయోగించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి గజమాల వేశారు. కొత్త బస్టాండ్‌ నుంచి మార్కెట్‌యార్డు వరకు టపాసులు కాలుస్తూ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సతీమణి శ్వేత, కుమారుడు స్వరణ్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం..

మార్కెట్‌ యార్డు ఆవరణలో రెడ్‌క్రాస్‌ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం చేపట్టారు. శిబిరాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ ప్రారంభించగా, మొత్తం 993మంది శిబిరంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జ్యోతి, జెడ్పీ వైస్‌ చైర్మన్‌ యాదయ్య, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ లక్ష్మి, వైస్‌ చైర్‌పర్సన్‌ సారిక, మార్కెట్‌ చైర్మన్‌ గోవర్ధన్‌రెడ్డి, ఎంఈఓ మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌: మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నవాబుపేట: జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌ విండో చైర్మన్‌ నర్సింహులు, మార్కెట్‌ చైర్మన్‌ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీఆర్‌ఎస్‌ యువత ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేసినట్లు మండల యువత అధ్యక్షుడు శ్రీనివాస్‌ తెలిపారు.

మిడ్జిల్‌: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌ వద్ద కేక్‌ కట్‌ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శశిరేఖ, మండల అధ్యక్షుడు పాండుయాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

నగదు వెదజల్లిన అభిమాని

స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం ఓ అభిమాని గాల్లోకి నగదును వెదజల్లి అభిమానాన్ని చాటుకున్న సంఘటన చర్చనీయాంశంగా మారింది. బాలానగర్‌ మండలానికి చెందిన బీఆర్‌ఎస్‌ నాయకుడు మండలంలోని గొల్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కేక్‌కట్‌ చేసిన వెంటనే తన చేతిలో ఉన్న రూ.500ల నోట్లను ఆకాశంలోకి వెదజల్లాడు. దీంతో ఒక్కసారిగా నగదును దక్కించుకోవడానికి కార్యకర్తలు తోపులాడుకుని ఒకరిపై ఒకరు పడ్డారు. దాదాపు రూ.50వేలను వెదజల్లినట్లు తెలిసింది.

జడ్చర్లలో ధూందాం..

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక నేతాజీ చౌరస్తాలో ధూందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ గాయకుడు సాయిచంద్‌ పాటలు పాడి ఆకట్టుకున్నారు.

మొక్కలను సిద్ధం చేయండి



కోయిలకొండలో నర్సరీలో మొక్కలకు నీరుపడుతున్న ఎంపీడీఓ జయరాములు

కోయిల్‌కొండ: హరితహారంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నర్సరీల్లో మొక్కలను సిద్ధంగా ఉంచాలని ఎంపీడీఓ జయరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని పారుపల్లిలో నర్సరీని ఆయన పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సెగ్రిగేషన్‌ షెడ్డును సందర్శించారు.

నర్సరీల పరిశీలన..

నవాబుపేట: నర్సరీల నిర్వహణ మరింత వేగం చేయాలని ఎంపీడీఓ శ్రీలత సూచించారు. శుక్రవారం మండలంలోని యన్మన్‌గండ్ల, రుద్రారం, కారుకొండ నర్సరీలను ఆమె పరిశీలించారు. నర్సరీల్లో గ్రామాల వారీగా టార్గెట్‌ ఇచ్చి కవర్లు నింపటం జరిగిందని, అందుకు అనుగుణంగానే విత్తనాలు విత్తడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి, ఈసీ ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి



తిమ్మాయిపల్లిలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

అడ్డాకుల: మండలంలోని తిమ్మాయిపల్లిలో శుక్రవారం సీసీరోడ్డు నిర్మాణం పనులను జెడ్పీటీసీ సభ్యుడు ఎస్‌.రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ ద్వారా రూ.5లక్షలు మంజూరు కావడంతో పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులను నాణ్యవంతంగా చేయించాలని అధికారులను కోరారు. అనంతరం అడ్డాకుల, శాఖాపూర్‌ గ్రామాల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి ఆల రఘుపతిరెడ్డి స్మారకార్థం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు జయన్నగౌడ్‌, సర్పంచ్‌ ఆంజనేయులు, కోఆప్షన్‌ ఖాజాషౌరీ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌గౌడ్‌, విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండలంలోని రాంపూర్‌, దమయాపల్లి గ్రామాల్లో సీసీరోడ్డు పనులను శుక్రవారం అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్‌ ఏఈ ఇసాక్‌ మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నిధులు ద్వారా రాంపూర్‌ గ్రామానికి రూ.15లక్షలు, దమాయపల్లికి రూ.5లక్షలు మంజూరయ్యాయని, కాంట్రాక్టర్లు నాణ్యతతో పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు భీంరెడ్డి, ప్రవీణ్‌, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యం ఇవ్వాలి



నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

మహబూబ్‌నగర్‌ న్యూటౌన్‌: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్‌ చేస్తూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం మాట్లాడుతూ బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించడం ద్వారా పేద, మధ్య తరగతి విద్యార్థులకు మేలు చేకూరుతుందన్నారు. ప్రతి ఏడాది విద్యారంగానికి నిధులు తగ్గిస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ సహాయ కార్యదర్శి మధు, నాయకులు రాజు, అరవింద్‌, శివ, అరుణ్‌ పాల్గొన్నారు.

కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం



శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్న కరాటే నిర్వాహకులు

స్టేషన్‌ మహబూబ్‌నగర్‌: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాడల్‌ బేసిక్‌ ఉన్నత పాఠశాలలో శనివారం 7నుంచి పదో తరగతి బాలికలకు కరాటే శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల జీహెచ్‌ఎం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఫిట్‌గా ఉండవచ్చని అన్నారు. విద్యార్థులు కరాటే నేర్చుకొని ఆత్మరక్షణతో పాటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా సన్నద్ధం కావాలని వారు సూచంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, కవిత, నాగమణి, పరంజ్యోతి, వనజ, నిర్మల, శ్రీహనుమాన్‌ కరాటే, యోగా అసోసియేషన్‌ ఫౌండర్‌ కె.వెంకటేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి చౌడేశ్వరిదేవి ఉత్సవాలు



శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారు

స్టేషన్‌ మహబూబ్‌నగర్‌: జిల్లా కేంద్రం వీరన్నపేటలోగల శ్రీ చౌడేశ్వరిదేవి అఖండ జ్యోతి ఉత్సవాలను నేటి నుంచి రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు శ్రీతొగట వీరక్షత్రీయ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నలిగేశి లక్ష్మీనారాయణ, రంగం కురుమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం అమ్మవారికి ఉదయం అభిషేకం, అలంకార సేవ, సహస్రపుష్పార్చన, నైవేద్యం, మంగళహారతితో పాటు సాయంత్రం మహిళలతో లలిత సహస్రనామ పారాయణం, జల్దిబిందే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5న అమ్మవారి అఖండ జ్యోతుల ఊరేగింపు ఉంటుందని అన్నారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.